# ఒక కథ

[గరిమెళ్ల జగన్నాథము గారు]

పద్మాపురమునకు పదియామడల దూరమున పర్ణకుటీర మొకటి స్థాపించుకొని యొకయకించన వయోవృద్ధుడు తనయనంగు మనుమరాలగు (సతీ) సమేతముగా వాసముచేయుచుండెను. అది యంతయు నరణ్యసీమ. అందు వసించువారు నాగరికులు. అందరు దైవభక్తిపరాయణులు. ప్రాతఃకాలముననే శయనమునుండి మేల్కాంచి కాలకృత్యములం దీర్చుకుని సూర్య భగవానునికి వందనము లర్పించువారు.

అట్టియెడనొక యమావాస్యసంధ్యాసమయముననే ఘనతిమిర మెల్లయెడల పరివ్యాప్తమైయుండెను. అనంతనీలాకాశము నలుదిక్కులనుండి నల్లని జలధరము లలుముకొని తారకాగణముల తేజమునైన ప్రసరింపనీకుండ గగనసౌధమునకు చాదినీ వోలె గప్పియుండెను. అందుచే జీకటులు సూది మొనకైన జొరనీయ నంతదట్టముగా నుండెను. మిట్ట పల్లములు గల రాత్రిత్రోవ బోవు రథముభంగి, గుఱ్ఱపుసకిలింపుచందమున, గుండె లదరునట్లు ప్రళయకాల ధ్వనితో గుబగుబ యురుము లురుమజొచ్చెను. క్రూరరాక్షసులు పరిహాసాస్పదముగ పండ్లిగిలించుపగిది, మేఘుడు స్వశకటబంధితములగు తురంగముల నదలించు చబుకుచిగురు చందమున, వెండికడ్డీవోలె మెరుపులు మెరయ జొచ్చెను. వర్షము కుంభవృష్టిని కురియ సాగెను. వాయువు ప్రళయోద్వేగమున వీవ దొడంగెను. మేఘగర్జనలకు కడలు ప్రక్కలోని బసిపాపల భయానకరవములు, నీటికాల్వల మహావేగ సంచలనప్రవాహారవములు వింతహోరునకు విస్మయమందు నడవిజంతువుల యార్తరవములు, ప్రచండవాయుసంగీతమున సమ్మిళితము లగుచుండెను. మృత్యుముఖమున నుండు జీవులమొగపులవలె వీచు గాలికివటులంగికారవములు, లతలచే నల్లిబిల్లిగ నల్లుకొనిన పొదరిండ్లలోని భూత, ప్రేత, పిశాచగణములగర్గోలును బోలియుండెను. లత్సమయమున ప్రకృతి చూపరకు భయముగొల్పుభంగి భీభత్సాకారము దాల్చియుండెను.

ఇట్టి భయానకసమయమున నింట వృద్ధుడు మౌనముద్ర వహించి బట్టతల, బోసినోరు, చప్పిదవడలు, తెల్లని చమ్కీ తీగెలవంటి నెరసినవెంట్రుకలుగల పొడుగాటి గడ్డము గల్గియుండెను. అమితమగు ప్రాపంచిక కష్టసుఖములచే దేహము సడలి, ముడుతలు పడి, చర్మము సంచులవలె వ్రేలాడుచుండెను. వార్ధక్యముచే దేహపటుత్వము దప్పి, నిరంతరకృషివలన, నడుము వంగి గూను గలిగియుండెను. కీళ్లస్వాధీనతచే వణకుచుండెను. కఱ్ఱసాయమునగాని కదల నశక్తుడై యుండెను. ఇట్లున్నను ఓర్మిమాత్రము వీనిని విడువలేదు. వాడొక్కడే ప్రపంచమున నేకాకియై కాలము గడుపుచుండెను. వానియాలు, పుత్రులు, మనుమలు, బంధుగులు, 'నా' యనువారు లేకుండ నందరు నాశనమొందిరి. ఒక్క యామె మిగిలియున్నది. ఆమె నవయౌవనసుందరాంగియగు పదారువత్సరముల మనుమరాలు. వానిజీవితాశ, సౌఖ్యము ఔదార్యము. మన కథాకాలమునకు కొలదిదినముల క్రిందటనే యామెకూడ నదృశ్యురాలయ్యెను. ఎందు వెదకినను గానరాదు.

"ఆమెకూడ నశించియుండునా? ఒక యకాలమృత్యువువాతబడి యామె మృతకళేబర మెందేని బడియుండునా? లేదు. అట్లెన్నటికిని జరిగియుండదు. ఏలయన నేను మ్రుక్కిన యీ ప్రాంతములయం దెచ్చటనైన నామె జాడ కానకుండునా! మేకలను మగిడి తోలితెచ్చు నారిమష్య నెట్టియగాథనుండైన బ్రమ్మలేదు కదా? వీనిలో నెందైనను విగతజీవి యగునా పాత్రియగపడకుండునా? కాదు - అట్లెన్నటికిని కాదు. గండకపుండరీక శుండాల వ్యాళభుక్ హర్యక్ష తరక్షు భూదారప్రముఖ ప్రహరసత్వంబుల నెద్దియేని కబళించి యుండదుకదా? అట్లైనను నామె యస్థిపంజర మగపడియుండునే!" యని అట్లుగానరాకుండుటకు హేతు వెరయజాలక లోలోన గుందుచుండెను.

ఈప్రపంచమున సమస్తముగోల్పోయి తనజీవితాధారమని యెద్దాని నమ్మియుండెనో యామెకూడ దన్ను పరిత్యజించినందులకు ఖిన్నుడయి యధైర్యపడును నావేదనావిహ్వలుడు గాజొచ్చెను. "ఎట్లో ముంగాళ్లతో తడబడునడుగులతో మందను మేపుకొనుట కేగిన యింటియొద్ద వంటకములను జేయువారెవరు? వర్షాకాలమునకు జితుకుల జేర్చువారెవరు? ఇంటికి వచ్చిన తోడనే సపర్యలు చేయువారెవరు? నే నిట్లు నిరాధారమగు పక్షిపగిది కాలము గడుపవలసినదేనా? అయ్యో! ఇంతకంటె దుఃఖభాజనమగు చరిత్ర యెందేని గలదే" యని విలపించుచుండెను.

స్వకార్యసాఫల్యముచే నుబ్బు నుత్సాహము నతికష్టముతో నడంచుకొన యత్నించుచు "పాపడా! నోట మాటయైన నుచ్చరింప నక్కరలేదు. అంగీకార సూచనము జూపిన జాలును. భావియదృష్టానుగుణ్యవిజ్ఞానసంపన్నునిగా వించెదను. నీ వా నూతన జన్మము నందలి యానందములను సౌభాగ్యములను, యథేచ్ఛగా ననుభవింపవచ్చును. అట్టివి నీ వెన్నడు కని విని యుండవ"ని ప్రోత్సాహముచేసెను.

పా:—"అందులకు నే నేమిచేయవలసియుండును".

ఆ:—"రెండుపనులు మాత్రము చేయవలసియుండును. అందు ప్రథమమున నహర్నిశములు నీవునా సహచారివై సంవత్సర మున్నర మెలంగవలయును. అనంతరము నీయిచ్చవచ్చిన ప్రదేశమునకు బోవచ్చును. ఇదంత కష్టతమమైనది గాదు."

పాపడు దీనిని విని విచారగ్రస్తుడై వెనుకకు జతికిలబడెను. ఇంతలో మరల నురిమెను. వాయువు మహావేగముగా వీవదొడగెను. ప్రకృతికి భీకరముగా నుండెను. ఆగంతుకుని విచారములు దహించివేయుచున్నవి. నిశ్శబ్దముగానుండెను. తుదకు వృద్ధుడు నెమ్మదిగా గద్గదస్వరమున "ప్రథమ విషయమునే నంగీకరించెదను. రెండవది యేమి?" యని ప్రశ్నించెను.

ఆ:—"పృథ్వి యంతలో సంపూర్ణవినాశ మొందినవాడ నేనొక్కడనే. కాన నాకు మానవద్వేషము మెండు. అందుచే నీవు మనుష్యమాంస భక్షణమే యాధారముగా గొనవలయు" నని తొందరగా ననెను.

స్వజాతి రక్తమాంసములను రాక్షసివలె గబళించుట యను శ్యముని చెవుల బడినతోడనే పాపనికంతయు నసహ్యకరముగా దోచెను.

ఆ:—తొందరగా మృదుమధురోక్తుల "వినుము, నా జాగ్రదవస్థలో నెవరు స్వసౌఖ్యమును వీడి నన్నెల్లవేళలగంటికి రెప్పవోలె గాపాడుచుందురో, యెవరు మానవసంబంధములను సంపూర్ణముగా వీడెదరో, యట్టివారలే నా యీయుద్యమమున బాల్గొన నర్హులు. అంతల కన్నివిధముల నీవ నాయిచ్చవచ్చిన వాడవు. ఏమహాశక్తిసాయమున నీయందీయద్భుతానూనజీవితము నెలకొల్పుదునో యామహాశక్తి నిన్ను గొన్నిగంభీరత్యాగముల ను గోరును. నీ వద్దానికై భయమంద నక్కరలేదు. వాని నొనర్చు నులువులను నేను బోధింతును. సమ్మతింతువా?" యనెను.

పా:—"ఆత్యాగ మెద్దియో నిరూపింపుడు. నేను నరకకూపమున బడి శ్లేష్మములోని యీగవలె గొట్టుకొనుచున్నాను. దరిజేర నిరాశుడనైతిని. నన్నింకను మృత్యు వావేశించి కదపకున్నది. ఈయంధకారకూపమున నే నిలువజాల; ఈభారము నే భరింపలేను. కాన నాయట్టి యభాగ్యునకు నూతనజీవనము జేకూర్చి పుణ్యము గట్టుకొమ్మ" ని నేడెను.

ఆ:—"మనుష్యమాంసభక్షణాదీక్ష యొనర్చుకొనుట"

పా:—"అయ్యో! మరల నాకర్ణకఠోరభాషణముతో నా శ్రవణపుటంబులకు బాణములవలె నాటుచున్న"వని ఖేదమొందుచుండెను.

ఆ:—"అయ్యదియే కాని యింకొక్కటిమాత్ర మెల్లప్పుడు స్మరించుచుండవలెను. మరువరాదు. ఈ మాయాప్రపంచమున గొందరు మానవులు స్వస్వరూపములతోనే లోకద్రోహులై దుర్మార్గమున సంచరింతుర"ని హితబోధ చేసెను.

పా:—"ఇంక నెన్నేని కష్టముల ననుభవించెదను గాని నా యీ నష్టస్థితి భరింప జాల. మచ్చరము! దుస్సాధ్యము! కఠోరము!" అని విచారమున మునిగెను.

ఆ:—లేచి, "సరే నేబోయెద. ఇంకొక సమయకాలములో వచ్చెద."

పాపి.-భావిపరిస్థితులు యెట్టివను! ధనము-సౌఖ్యము-ఆహా-కలనైన గాంచలేదే! ఈకట్టెనటికెలకల ప్రకాశించునగ్నిపుంజములు సువర్ణకణికలగును గదా! నా యీ వికారాసౌఖ్య నిర్మల పర్ణకుటీర మలంకారములతో శోభిత దివ్యభవన మగును గదా! ఈపేదరికపు భోజనము మద్రసోపేతము విందగును గదా! ఈ బండరాతినేల యీకఠినప్రదేశము యీమట్టిమాత్రములో దివ్యాధిక దివ్యరత్నకంబళ మయి మగును గదా! అసంఖ్యాకులగు సేవకులు నా చేతిక్రింద గడగడలాడుచుందురుగదా! ఎల్లయెడల లెక్కకు మిక్కుటమగు తేజోమయజ్యోతు లలరుచుండుగదా! అప్రయత్నపూర్వకముగా వచ్చిన యీవింత సౌభాగ్య మెవ్వడు త్రోలనాడును? అట్లు చేయుట యసమంజసము. అజ్ఞానము, అనుచితము, మౌఢ్యము" యని యచింత్యమును వింతసొబగును గల గగనసౌధమును గాంచుచుండెను.

ఇంతలో నాగంతుకుడు కొన్ని మూలికలను నాకులను జేకొని వచ్చెను. ముసలివా డులికిపడి తలయెత్తి చూచెను.

ఆ:—"ఏమనియెదవు? సమ్మతింతువా?"

పా:—"ముమ్మాటికి! నతురాల సమ్మతింతును?"

అంతట నాగంతకుడు వానిని దనచేత నలిపి యొక లేపమును సిద్ధముచేసి వాని కన్నులకంటించెను. వెంటనే పాపి వెనుకకు తిరిగిపడెను. కన్నులు మూసికొనెను. కన్నుకొలకులనుండి నీరు కారుచుండెను. కన్నులు హిమవంతమువలె చల్లగా నుండెను. ఒడలెల్లెడల దావాగ్నిజ్వాలలు ప్రసరించుచున్నట్లు వేడిగా నుండెను. నిశ్చేష్టుడయెను. నోట మాట రాదు. స్మృతి దప్పియుండెను. కొలదికాలమునకే యుద్రేకము లడుగంటెను. కన్నులు విప్పెను.

పనసుకు ప్రళయోద్వేగమున ద్వారము తెరచెను. ఇప్పుడందెవ్వరును కానరాలేదు. దశదిశలు కలియ వెదకెను. సందేహమియు లేదు.

శూన్యగృహము నిష్ఫలమనోరథచిత్తుడై తలుపు మూసెను. వారనవు లేమైయుండిరి? వారిజాడ యిప్పటికి నెవ్వరిచే జూడబడియుండలేదు. ఇంకను వనయాశాలకలు శుష్కించిపోలేదు. ప్రజలప్రయత్నములు నలుపుచునే యున్నారము. ఏదేని తెలిసిన యిందే ముందు పొందుపరుతుము.

తుదకొక వేడినిట్టూర్పు పుచ్చి రుద్రకంఠస్వనమున నోడలు నీరవిడుచునట్లు గుండె లదరునట్లు గొంతుక బ్రద్దలగునట్లు ప్రకాశముగా, "హా! సతీనిరాధారుడ నగు నన్ను, కల్యాణకష్టదర్శన, నిన్నే జీవితాధారముగా నమ్మియున్న నన్ను త్యజింప మనసెట్లొప్పె. అయ్యో! నీ విప్పు డెవ్వనినైన సుందర వయోవిలాసుని మృదుమధురోక్తులకు మోసపోయి నీ పేరు సార్థకపరచుకొంటివా? అట్లొనర్చుటకు నీ కాశ్లాఘనెట్లు కలిగెను? అట్టితతి నాయట్టి యభాగ్యుని దుఃఖదాయక చరిత్రను స్మరించవైన స్మరింపవైతివా? ఇది న్యాయమా!" యని ఇట్లు స్వజీవిత విషయముల నొక్కటొక్కటిగా స్మరించుకొనుచు జూపరకు హృదయవిస్ఫోటన మొనర్చునట్లు రోదనము చేయసాగెను.

ఇంతలో ద్వారము టకటకయ్యెను. అంత నాకస్మికముగ బరధ్యానమునుండి మేల్కాంచి విస్మయమున ద్వారము తెరచెను. ఒక యపరిచితుడు లోన ప్రవేశించెను. అతడు దీర్ఘ రమి యారడుగుల యాజానుబాహుడు. నలువది వర్షముల ప్రాయము గలవాడు. కషాయ గభీరలోచనుడు వానినల్లయెత్తుకనుబొమ్మలు బొద్దుమీసములు చూపరకు భీతి గొలుపుచుండెను. వానిదేహము యథోచితస్థానస్థితములగు మాంసపుగండలనుగలిగియుండెను. వృద్ధుడు భయాశ్చర్యాన్వితస్వాంతుడై వెలవెలబోయి యెట్టకేలకు ధైర్యము దెచ్చుకొని కూర్చుండ వేదికనొసంగెను. చలి పెక్కుట మగుటచే గజ్జె లెగసి ప్రోవి దిగజారుచున్న మంటలను మరల ప్రజ్వలింపజేసెను. తలుపు మూతబడెను. వర్షాగమమున నిల్లు చేరలేక వలదాచుకొన వచ్చిన పాంథుడు కాకపోనియుండ నని వానినముంగిట నన్నుముంచెను. అయపరిచితుడు వానిని మ్రొక్కి దక్షిణధ్యానమున నెట్టిమాపులు చూడజొచ్చెను.

ఎల్లయెడల నిశ్శబ్దముగా నుండెను. లత్సమయమున శిరంప్రవేశించినట్లు ఆకాశము విరిగిన, ట్లురిమెను. వెంటనే పెద్ద గాలి యొక్కటెట్టిన నడిసెకప్పు నెత్తివేసెను. ఎన్నడును లేని విధముగా పిడుగులు వెడలజొచ్చెను. కొలదికాలములోనే పర్జన్యుడాగెను.

ఇద్దరు మనపరిచితాపరిచితులు సంభాషణ మొనర్చుకొంచిరి. శాస్త్రసమ్మతముమైన పూర్వపరిచితుడే ప్రారంభించెను. "ఆశా! మీ రెవ్వరు? మీ నామధేయం బెద్ది? వర్షాతిశయమున నీ భయపడుచుంటిరా?"

అపరిచితుడు:—"నన్నెరింగి మొనరించుటకు పూర్వము మిమ్మెరుంగుటయే శ్రేయస్కరంబు"

వృద్ధుడు:—"నాపేరు పాపడందురు కాని పాపి యని పిలుచుటయే వాడుక. మీ పేరు?"

ఆ:—"ఆగంతకుడనై నా నుండుట మీరు చూచుచునే యున్నారుగదా?"

పా:—"అట్లయిన యతిథిసత్కార మంది రేల?"

ఆ:—"అక్కరలేదు. ఏల నన్ను బాధపెట్టెదర"ని విసుగుదలతో ననెను.

పా:—"అయ్యా! యేల యట్లనుచున్నారు మీకేవేని యిక్కట్టులు సంప్రాప్తించెనా?"

ఆ:—"నేను మహాకష్టముల ననుభవించినాడను. ఇంత కఠినముగా నావలన నెఱుంగ గోరకుడు. మీరు సుఖముగా నున్నారా?" యని విచారముతోడను విసుగుదలతోడను ప్రశ్నించెను.

పా:—"అయ్యా! మీకంటె మిక్కుటముగు నిక్కట్టులచే నాదు దేహము తూట్లు పడియున్నది. 'పాపీ చిరాయుః సుకృతీ గతాయుః' అను నార్యోక్తిని సరించి యింకను జీవించి

## సమస్య

ఈ ఫిబ్రవరి నెల ౪-వ తేదీ తిరుపతి శ్రీ మహంతువారి ధర్మశాల మైసూరు సంస్థాన పండితులు శతావధాని కావ్యకళానిధి చిదంబరశాస్త్రులవారు అష్టావధాన మొనర్చిరి. నాటి పృచ్ఛకవర్గములో నొక్కఁడగు పాత శ్రీభేద సుబ్రహ్మణ్యకవి యీ క్రింద వ్రాసిన సమస్య నొసంగిరి. శతావధానిగారు ఆసమస్య యొక్క నిశ్చయస్థితి తెలియునట్లు పూర్తిగావించిరి గాని ఆ సమస్యను ఏతత్కవీశ్వరు లేరీతి పూర్తిచేయుదురో యెఱుంగ కుతూహలుఁడనై యున్నాను.

ఇట్లు కోరుటకు నతిముఖ్య కారణ మేమనగా:— నాఁటి యష్టావధానము రాత్రి 7 గంటల కారంభమయి 11 గంటల వఱకు జరిగినది. సమస్య పూర్తియైనదియు, 11 గంటలప్పుడు ఆ సమస్యలో "గాంధి పుట్టెను" అర్చి చిత్రముగా నుండుట చేతను, ఆసమయముననే బొంబాయిగవర్నరు విడుదల యుత్తర్వు జారీచేయుటయు తప్పక వింతగొలుపుచున్నవి గనుక ప్రచురింపఁ గోరితిని.

సమస్య:

"ప్రాజ్ఞగుణుండు శంభుఁడు సుభద్రను
 బొందఁగఁ బుట్టె గాంధియున్"

కొత్తపల్లి సుబ్బన్నాచార్యులు

యున్నవాఁడ"నని దినకరుని వింతగమనము వొంటి నీరువిడుచునట్లు విచారమున విన్నవించెను.

ఆగంతుకుఁడు బొమలు ముడివైచి యతిశ్రద్ధతో ముసలివానిమాట లాలకించి కనుబొమలెగయ నుదురు ముడుతలుపడ దీర్ఘాలోచనము సల్పుచున్నట్లుండెను. తుదకు నిరాశాబద్ధునివలె పెదవు లదరించి వేడినిట్టూర్పువుచ్చి యి ట్లుపన్యసింప నారంభించెను. "నీవు మందభాగ్యుఁడవు. నీ వాకస్మికముగ నస్వస్థుఁడవైతివేని గొంతుకలో గంజిపోసెడు వారు లేక మందుమాకు లేక మృత్యుముఖమున బ్రగ్గవలసినదే నా? నీనాశనానంతరము నీశవదహనముచేయువా రెవరు? సమీపమున లెక్కకొక్కఁ డైనను లేఁడే! ఏమార్గస్థుఁడో, ఏపాలమురయితో, నీమరణావస్థ నెఱిగి నీకు దహనాదిక్రియ లాచరింపవలెనుగదా? నీ వితరుల దయాదాక్షిణ్యములపై నాధారపడి యుండవలయునుగదా? ఇంతకు మున్నె యేయేలుగుగాని, నక్కగాని, తోడేలుగాని నీప్రేతమును ఒసిగట్టి, నీ శవము నెచ్చోటకో యీడ్చుకపోయి ఛిన్నాభిన్న మొనర్చునే! శేషమాంసఖండములు ఖగములపాలగునే! ఎంతదుస్థితిపాలగుదువే! ఈవిషయ మెన్నఁడేని విమర్శించితివా! తలఁపునైన దలంచితివా!" యని బోధించెను.

పాపి యంత క్రోధావేశుఁడై ముందుకు వంగుచు భయానకవిస్మయదృష్టుల బరపుచు, వార్ధక్యముచే వణకుచు, లోందగా నస్పష్టవచనముల 'నపరిచితుఁడవయ్యుని యిట్టిపరుషములను బల్కఁ సాహసించువాఁడ వీ వెవ్వఁడ' వని గాదరించెను.

సరల మగిమెను. నాయువు ద్రేకించెను. అపరిచితుఁడు ఖిన్నుఁడై మూగవానివలె మౌనముఁ వహించెను. తుదకెట్లో ధైర్యము తెచ్చుకొని "మనుష్యుల కదియే యెఱుఁగవలదని ప్రప్రథమున నే బ్రోరించితిని. అసభ్యము, అవాంఛనీయము, నిందనీయ మగు నానాశోధనపూర్ణ మొనర్ప సాహసింపలే కున్నాఁడ. మత్కృతకృత్యములకు పశ్చాత్తాపము పడఁజాలకున్నాఁడను— నే నిప్పు డెంతహీనుఁడనుగా బొడగట్టుచుండినను యైహికప్రపంచమందు మానవాతీతమగు నద్భుతశక్తి నాయం దంకురించియున్నది. నీవు నీయొక్క దుస్థితి నెట్లు నిర్విఘ్నింతువో అట్టియున చెప్పుము అరక్షణమున సఫలము నొందుదువు. ఈయార్థికప్రపంచమున నట్టియద్భుతశక్తి నాయం దొక్కనియందుమాత్ర మంకురార్పణమైనదని వక్కాణించుచున్నాను. నీకు నూతనజీవన మిచ్చుట, యౌవనము పునరుద్ధరింపజేయుట యంగవికృతములను వినాశ మొనర్చుట, నీ నేత్రములకు నూతనవికాస మొదవజేయుట, నాకు సంపూర్ణయంగసౌష్ఠవము నిచ్చుట, అంతేయు నరక్షణమునవే యగును. అమితవ్యయమునకైన దరుగని ధనరాసుల గల్పింతును. ఇట్టికోరిక నీకుగలదా? అని ప్రియోక్తులు పల్కెను.

పాపి అపరిమిత దారిద్ర్యనీరధి మునింగి వైసుకు గతిలేక పలుబొములు పడుచుండుటచేఁ గలనైనగాంచని ధనరాసుల దలంపఁగనె యాశ్చర్యానేకచిత్తుఁ డయ్యెను. నూతనాదృష్టమును విని విశ్చేష్టుఁడై శూన్యప్రదేశమున శూన్యహృదయమునుండి శూన్యదృష్టులు బరుపఁ సాగెను. తన భావివర్తమానపరిస్థితుల యంతరాయమును దర్శించి నూతనజీవితమున కాశాపూరితుఁ డయ్యెను.

## మహేంద్రగిరి - భగవత్పల్లి

[దేశిరాజు రామదాసుగారు]

(గతసంచిక తరువాయి)

మందసాలోఁ గొనినపండ్లు తప్ప నాకెక్కడను పండ్లు దొరకుటలేదు. ఆపరునాఁ డేకాదశియగుట నిరాహారము చేసెదననుతలంపుతో "కమనీయభూమి భాగములు లేకున్నవే పడియుండుటకు దూదిపరుపులేల" యని తలంచుచు అంగుళమేని, రెండేసియంగుళములలోతుగా లనేకములు పడియున్న యరుగుపైని జేనెడు వెడల్పు బల్లవైచుకొని యచ్చటనే నాఁటిరాత్రి యంతయుఁ బుచ్చితిని.

లోకబాంధవుఁ డుదయగిరిమీఁదఁ బొడచెను. బిసేయి నడిగి శబరులను సాహాయ్యముతీసుకొననిచ్చలేక తిన్నగా రాజబసమార్గముఁ బట్టిపోతిని.

మార్గమతి రామణీయకముగానుండెను. నానాతరునికుంజములతోను, మార్గమధ్యమున చిఱుపొదలతోను నలరారుచుండె. ఇర్వాచిత్రముగా పెండెలగందుపండి చోడి వరి మొదలగు పైరు పంటలును, అరటితోఁపులును గానవచ్చుచుండును. పిల్లకాల్వలకును బట్టీలకును విధివిరామములేదు. మార్గము జలమయంబయియుండెను. చూచిన నీకాలమందే గదా చూడవలెను. లేయెండ తాకుచెట్లయాకులపైనున్న జలబిందువులు ముత్యములవలెఁ జూపట్టెను. అగమ్యగోచరములగు పెద్దబట్టె తెడతెగక హోరుమని ఋషభగాంధారమధ్యస్థముగ శ్రుతివేయుచుండెను. అప్పుడు నాకు గలుగు నిర్మలానందము సర్వాంతర్యామి కెఱుక. విపులమంద మారుతము వీచుచుండెను. ఎన్నియో యానందమైన యూహలు పొడకట్టుచుండెను.

ఇట్లు తలపోయుచు పోవుచుండ నొకనిర్ఝరముఁ గాంచితిని. అచ్చట నొకపిట్టయేనియు దృష్టిగోచరము కాలేదు. లహరి యతివేలముగఁ బొరలుచుండెను. లోతు మోకాటిబంటికిమించి లేకున్నను, దిగి రెండడుగులు పెట్టునరికి ఒడలు జలదరించెను, కొంచెము భయము గలిగినట్లాయెను. అంతలో నాపూర్వికులఁ దలంచుకొంటిని. భయ మెటకో పటాపంచలాయెను. అప్పుడే కాదు. ఆ వెనుకగూడ నెన్నఁడు తారసించుటలేదు. ఇట్లు రెండు పొరుగడ్డలను దాఁటి మూఁడవబట్టిని తరించితిని.

అచ్చోట బాట మృగ్యమై పోయెను. ఎటుపోవుటయో యెఱుఁగక యచ్చటఁ గూర్చుండి దంతధావనముచేసికొను చుంటిని. అంతలో నచ్చటికి కటిస్థలకాంచియు, నారోహమధ్య కాపీనుఁడును, నతిదృఢకాయుఁడును నగు నొక శబరుఁడు వచ్చెను. వాని గాంచి లబ్ధధైర్యుఁడనై పర్వతారోహణమునకు మార్గ మెద్ది యని ప్రశ్నించితిని. వాఁడు నాఁటిదినమున న్యాయాధికారి కొండపైకి రాగలఁడనియు, నతని కొఱకుఁ గొందఱు శబరులు పోయెదరనియు వారితో నేను పోవచ్చుననియు చెప్పెను. దానికి వల్లె యని యొకగడియ యాగితిని. ఇంతలో వారు ప్రాతఃకాలకృత్యములను దీర్చుకొని, చద్దులు గుడిచి, మోదుగగిడులను శిరసులనుదాల్చి, దండములను కేలనూది ప్రయాణించిరి. సుమా రొకమైలు దూరమున నున్న రాజబసవఱకు నగచరులగువారికన్న ముందు పోగలిగితిని. అక్కడనుండి ప్రయాణాయాసముచేతను, నుపవాసశ్రమచేతను, వెనుక బడితిని.

ఏమైన నేమి పర్వతారోహణము చేయుచున్నకొలఁది నుత్సాహ మతిశయించుచుండెను. బాట గజము వెడల్పునఁ జక్కఁగ దిద్దబడినది. ఇరుకెలంకులు నాహ్లాదదాయకముగా నుండెను. ఒకప్రక్క క్రింది వైపు చూచిన కనులు దిరుగునంతటిలోతును, రెండవవైపు మెడనెత్తి చూడవలసినంత యెత్తును గలిగి యుండెను. ఆడనాడ నామ్రరసాలకదంబాది తరువులు గలిగియుండెను. ఎక్కుచున్నకొలఁది నానందము హెచ్చఁ జొచ్చెను. బాలభానునిసువర్ణకిరణములు సర్వరహస్యములను వెలిబుచ్చఁ జొచ్చెను. అగోచరమై యవ్యక్తమధురస్వనమునించు పిల్లకాల్వలనినాదముతప్ప వేరేమియు సద్దులేకుండెను. శకుంతములు గాని పిపీలికములైనా కీటకములుగాని దోవఁ గాన్పింపకుండెను.

అంతకంతకు నాతపము హెచ్చఁజొచ్చెను. దానితో నాయాస మతిశయించెను. శ్రమ నపనయింప మంచుచే చెమ్మగిల్లిన రాళ్లపై విశ్రాంతి చేకొనుచుంటిని. ఒకొక్కపరి చక్కఁగా పెరిగిన పచ్చికపైఁ బరుండియుంటిని. కొంతతడవు భగవత్పాదుని ప్రసాదదృష్టిచేఁ గాఁబోలు పుష్పవృష్టింబోలె నొకటిరెండునిముసములకు మించకుండ మిన్నేటిగంగ నాపయిం బడుచుండెను. అచ్చట సర్వము నిర్మలముగా నుండెను. దృష్టియు, నభమును, మారుతము, ఆనందము, నిర్మలముగా నుండెను. ఆలోచన లతిచక్కగా సాగుచుండెను." అహా! విజనత్వమా! యోగులు నిర్జనప్రదేశమున నేకత్వముఁ గోరుట కిది యే కారణము కాఁబోలు. నాగరికతాప్రపంచముయొక్క కల్లోలము లేక పరమునిపాదపంకేరుహచింతన లభించును.

కొండ నెక్కుకొలఁది ఋషుల కేల ఆర్థికసమస్యలు కలుగలేదో పొడగట్టినది. ఈసంగతిని చెప్పవచ్చుడు మఱల మహాత్ముఁడు గాంధి పొరపడెనేమోయని తలఁపవలసివచ్చినది. మహాత్ముఁడు ఆవుపాలను నిషేధించెను. ఆవుపాలనే కాదు. అన్నిపాలను. అతఁడు చెప్పుకారణములలో నారోగ్యప్రదములు కావనునది యొకటి. అనఁగా రోగములేనియావుపాలు మనకు లభించునాయని ఈనగమునందలి పచ్చికఁ జూచినవా రట్లుతలఁపరు. ఎత్తగుచున్నకొలఁది పూరిసాన్పులు తప్ప ఫలవృక్షము లేమియు లేవు. ఉన్న స్వల్పవృక్షములును సర్వకాలఫలదంబులు కావు. మానవులమగు మనము ఫలభక్షకులై యుండఁగలముగాని పూరి మేసి యుండఁగలమా? మందెడావులను సంవత్సరకాలము మేపుటకుఁ దగినంత పచ్చిక యుండెను. అదిచూచి నాల్గావుల నీకొండకుఁ గొనివచ్చిన నీకొండపై సుభిక్షముగా, నీవమగు దాస్యవృత్తికి లోఁగ నవసరములేకయే హాయిగా బ్రదుకవచ్చునుగదా యని తోచినది. నిజముగా నదియే యోగ్యమార్గము కాఁబోలు. ఆదిమార్యులు ఆలమందలను కాచుకొని వానిక్షీరపానముఁ జేసి యుండలేదా" యని యోజించుచు సరాసరి కొండశిఖరమున కెక్కిపోతిని. ఎక్కుకొలఁది నాయాసమగ్గలమైనది. సార్ధదినముగా నభోజినైయుంటి నీక నమూనైన పెట్టనోప ననుచు భగవంతునిపై భారము వైచి యూరకుంటిని.

భగవన్మాయలు వాఙ్మనసాతీతములు గదా. నాగమ్యస్థానము కాలుగడియదూరముకన్న నెక్కుడు లేదు. అప్పుడు వెట్టివాండ్రును, కచేరిబంట్రౌతులును కలసి పదిపది హేనుమంది నాకగపడి లావుదూరము లేదని హెచ్చరించిరి. వారు న్యాయాధికారినిమిత్తము పాలు తగినయలుపాసామానును పట్టుకొని వెళ్లియుండిరి. నాఁటిదినమున న్యాయాధికారి రాకతమున వారు వానిని తిరుగ కొనివచ్చుచుండిరి. దీనినంతయు వారి నడిగి తెలిసికొంటిని. తదుపరి నాకు దప్పిగానున్నది; పాలనిమ్మని యడిగితిని. దానిని వారు సంతసించుచు నిచ్చివైచిరి. సుమారు తవ్వెడు మూఁడుసోలలుండును. అవి త్రావి లబ్ధచేతస్కుఁడనై దృఢకాయుండనైతిని. పాలిచ్చిన కొండవానికి నాకృతజ్ఞతఁ దెలుపుటకు రెండణాలిచ్చితిని. కాని యడవులయం దింక న్యాయము నశింపలేదు. పాలంతఖరీదు చేయదని యొకయణామాత్రమే పుచ్చుకొని మిగిలినది యిచ్చెను.

అనంతరము నేను గోకర్ణేశ్వరుని దేవాలయము చేరితిని. ప్రక్క నొకకూపమును, నొకప్రవాహమును కలవు. ఆ ప్రవాహము నాల్గడుగుల వెడల్పు అరగున్నరలోతుకన్న హెచ్చు లేదు. అందు స్నానము చేసి స్థాణువిహీనమైన గోకర్ణేశ్వరదేవాలయమును దర్శించి తదుపరి బంగాళా చేరితిని. అచ్చటిచిత్రము లేమని వర్ణింపగలను! బంగాళాయొద్ద వర్షము లేదు. దానికి నూఱడుగుల క్రింద ప్రత్యక్షముగా వర్షము పడుచుండెను. అప్పుడు కాళిదాసుని

శ్లో॥ ఆమేఖలం సంచరతాం ఘనానాం
ఛాయా మధుస్సానుగతాం నిషేవ్య;
ఉద్వేజితా వృష్టిభి రాశ్రయన్తే
శృఙ్గాణి యస్యాతపవన్తి సిద్ధాః॥

అను శ్లోకము స్మరణకు వచ్చి పరమాహ్లాదభరితుఁడనైతిని. ఆ కూటమున శీతబాధ యగ్గలము. పంచయార్లవైచిన మఱునాఁడు కూటావరోహణమువఱకు నాఱలేదు. నాఁడు జన్మసాఫల్యము కాదగినన్ని ప్రకృతిసౌభాగ్యములను చూచితిని. నాకడ బింబగ్రాహిణియంత్ర ముండిన కొన్ని ప్రతిబింబములను తీసియుందునుగదా యని యంత్రములేమికి వగచితిని. బంగాళ యంతయు మూయఁబడినను పంచద్వార మొకటి తెఱవఁబడియుండెను. అందు పరుండి నాఁటిరేయి గడప నిశ్చయించి లోనికి బోతిని. ఆప్రకోష్ఠమునుండి జలరాశిపై కవలోకనములు పంపియుంటిని. అచ్చటికది పంద్రెండుమైళ్లున్నను విస్పష్టముగాఁ గనఁబడుచుండెను. అందు పసుపిల్లనదులు సాంధ్యరాగముచే నరుణమై గైరికమట్టి కలిపిరా యనునట్లు లుండెను. "ఏమిదింత" యని, బయటికి వచ్చి చూచితిని. చూచునరికి సర్వ మదృశ్యమయ్యెను. పాతాళవాసుల కావాసములా యనునట్లు గంభీరముగా భూధరములును మహీరుహములును తప్ప వేఱేమియుఁ గానిపింపలేదు. వెండి లోనికిఁ బోతిని. పారావారపర్యంతముఁ గాన్పింపఁ జొచ్చెను. ఇట్లనేకపర్యాయములు లోనికిఁ బోయి వైకివచ్చునంతలో లోకబాంధవుఁ డపరకూటము దాఁటియదృశ్యుఁడయ్యెను.

భీమేశ్వరుని దేవాలయము పై నరమైలుదూరమున నున్నదని నా కెఱుకబడకపోవుటచేతను, విశేషము లేమి యని కపశ్నించుటకది! నిర్జనప్రదేశమగుటను, నదియే గవ్యస్థానమని వైకిఁ బోక నాఁటిరేయి బంగాళాయందే గడపితిని.

మఱునాఁడు ప్రాతఃకాలమున బాలభానుని దర్శించి యెట్లు కొండదిగినదియు, సరాసరి కొండదిగునరికి, నాజనకుఁ డెట్లు సాక్షాత్కరించినదియు, తదుపరి యెట్లు మేము నిజనికేతనమును చేరుకొనినదియు నిట విశదీకరించు టనావశ్యకము.